❖•❖•❖ 43 ❖•❖•❖

# అతుకులేని ఆచ్ఛాదనము

*"సైనికులు యేసును సిలువవేసిన తరువాత ఆయన వస్త్రములు తీసికొని, ... వాటిని నాలుగు భాగములు చేసిరి; ... ఆ అంగీ కుట్టులేక, పైనుండి యావత్తు నేయబడినది. గనుక వారు – 'దానిని చింపక, అది ఎవనికి వచ్చునో అని దాని కోసరము చీట్లు వేయుదమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి'; వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీ కోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను" (యోహాను 19:23, 24).*

యేసును సిలువవేయవలసిన బాధ్యత అప్పగింపబడిన నలుగురు సైనికులుండిన సేనా భాగములోని సభ్యులు యేసు వస్తువులను ఆ నలుగురి నడుమ పంచుకొన్నారు అని నాలుగు సువార్తన గ్రంథకర్తలు పేర్కొన్నారు (మత్తయి 27:35, 36; మార్కు 15:24; లూకా 23:34; యోహాను 19:23, 24). ఈ వాస్తవము గూర్చి మిగిలిన మూడు సువార్తల కంటె యోహాను వ్రాసిన సువార్త ఎక్కువ సమాచారమును ఇచ్చుచున్నది. సైనికులు యేసు వస్త్రములను వారి మధ్య ఎలా పంచుకొన్నారో తెలియజెప్పుచు, చీట్లు ఎందుకు వేయబడ్డాయో వివరించుచు, వారు చేపట్టిన ఈ చర్య ద్వారా కీర్తనలు 22:18లో గల ప్రవచనము నెరవేరినదని యోహాను మనకు తెలియజెప్పుచున్నాడు. మిగిలిన సువార్తలు లేఖనముల నెరవేర్పును పేర్కొనకుండా చీట్లు వేయబడినవనియు ఆయన వస్త్రములు సైనికుల మధ్య పంచుకొనబడినవనియు మాత్రమే చెప్పుచున్నవి.

బాధితులు సిలువవేయబడినప్పుడు వారి యొద్ద మిగిలియుండు ఏ వస్తువునైనను వస్త్రములనైనను తీసికొను హక్కు మరణశిక్ష విధింపబడిన వారికి దానిని అమలుచేయాల్సిన అతి భయంకరమైన కార్యభారము అప్పగింపబడిన సైనికులకు ప్రధానము చేయబడినది. లేఖనములలో సవివరంగా పేర్కొనబడకపోయినప్పటికిని, ఆనాటి ఆచారములు మరియు సంస్కృతుల దృష్ట్యా, యేసు వస్త్రములకు సంబంధించిన ఐదు అంశములను ధరించుకొని గొల్గొతాకు చేరుకొన్నాడని నమ్ముట సహేతుకమైనదే. బయట ధరింపబడిన ఉడుపులలో నాలుగు ముక్కలుండినవి; ఏలయనగా ఆయన చివరిసారిగా అపహాస్యము చేయబడుచుండిన సమయము ముగిసిన తరువాత ఎర్రని వస్త్రము తీసివేయబడినది, అప్పుడు సైనికులు యేసు పట్టబడినప్పుడు ధరించియుండిన అవే వస్త్రములను ఆయనకు తొడిగించారు (మత్తయి

27:31 చూడుము). కాబట్టి, గొల్గొతా యొద్ద, ఆయన తలపాగా, నడుము దట్టి, పైనకప్పుకొను వస్త్రము, మరియు చెప్పులు ధరించియుండెను. ఆయన లోపల ధరించియుండిన వస్త్రము ఒక అతుకులేని, ఒకే ఒక్క ముక్కయై యుండిన ఆచ్ఛాదనమై యుండినది. మరియు యేసు తల్లి, ఆయన కొరకు ఈ అతుకులేని అచ్ఛాదనమును అల్లినదనియు తీర్పులు జరుగబోతున్నాయనగా కొద్దిసేపటి క్రితమే దానిని ఆయనకు ధరింపజేసినదనియు భావింపబడినది.

యేసు ధరించియుండిన వెలుపలి వస్త్రములను పంచుకొనుటలో సైనికులకు ఎవ్విధముగానైనను ఇబ్బంది కలుగలేదు. ప్రతి ఒక్కడు వానికిష్టమైన వస్తువును ఎన్నుకొన్నాడు, అంతటితో ఒక పనైపోయింది. ఈ సన్నివేశమును మత్తయి, మార్కు, మరియు లూకా వివరించుచున్న విధానము, సైనికులు యేసు ధరించియుండిన వెలుపలి వస్త్రముల ప్రతి ఒక్క ముక్క కొరకు చీట్లువేసికొన్నారని అటు ఔనని రుజువుచేయడం లేదు ఇటు కాదని రుజువుచేయడం లేదు. ఆ ముక్కలన్నీ కూడా ఒకే విలువచేసేవై యుండవు, కానీ అవి పంచుకొనబడిన తీరు చూస్తే వాటిని పంచుకొనుటలో సైనికులకు ఎటువంటి కష్టము కలుగలేదని అగుపించుచున్నది.

ఏదిఏమైనా, ఈ అతుకులేని ఆచ్ఛాదనము భిన్నమైన అంశమై యుండెను. అదొక అసాధారణమైన వస్త్రమై పైనుండి క్రిందివరకు అతుకులేకుండా ఒకేఒక ముక్కగా అల్లబడి యుండినందువలన, సైనికులకు రెండు సమస్యలు ఎదురయ్యాయి. మొదటిగా, దానికి అంచులు కలుపబడిన అతుకులు లేవు. అలాంటప్పుడు నలుగురిలో ప్రతి ఒక్కడు ఒక భాగాన్ని ఎలా తీసికొనగలడు? వారు అతికింపబడిన అంచుల ప్రకారము దానిని భాగింపలేకపోయారు, ఏలయనగా దానికి అతికింపబడిన అంచులు లేవు రెండవదిగా, దానిని ముక్కలుగా చేసినట్లయితే అది పాడైపోతుందే గానీ ఎందుకూ పనికిరాదు. యోహాను ప్రకారము, దాని కొరకు చీట్లు వేయాలని ఏకీభవించుట ద్వారా సైనికులు వారి సందిగ్ధమును సరిచేసుకొన్నారు. ఈ విధంగా, చీటి ఎవరి పేరున వస్తే వాడు దానంతటిని ఒక్క ముక్కగా, చింపకుండా, పాడుచేయకుండా, ఉన్నది ఉన్నట్లుగా అతుకులేని ఆచ్ఛాదనముగా పొందుకొంటాడు.

సైనికులు అంచులేని ఈ ఆచ్ఛాదనమును చూచి దాని అందాన్ని మరియు అపూర్వతను ఆస్వాదించినప్పుడు, "మనము దానిని చింపక, అది ఎవనికి వచ్చునో అని దాని కోసరము చీట్లు వేయుదము" అని వారు ఒకరితో నొకరు చెప్పుకొన్నారని యోహాను వ్రాయుచున్నాడు (యోహాను 19:24ఎ). నలుగురిలో ఒక్కడు ఆ వస్త్రమును పొందుకొను పద్ధతిని నిర్ణయించుకొనిన తరువాత, వారు చీట్లు వేసికొన్నారు. వారు చీట్లు వేసికొనబడడమనేది చాలా చిన్న విషయమై యుండినది, సైనికులకు అది ఒక ఆషామాషీ పనియై యుండినది. కానీ యోహానుకు అది గొప్ప మహత్వపూర్ణమైన విషయమై యుండినది. ఒక ముఖ్యమైన పాత నిబంధన ప్రవచన నెరవేర్పును యోహాను దానిలో గమనించాడు. గనుక పరిశుద్ధాత్మ ప్రేరేపణ చొప్పున ఆయన, "... లేఖనము నెరవేరునట్లు ..." అని ఘోషిస్తున్నాడు (యోహాను 19:24). సైనికుల చర్య ద్వారా నెరనేరిన ప్రవచనము గూర్చి మరి ఎక్కువ స్పష్టత మరియు వక్కాణింపు నిమిత్తము, ఆయన గ్రీకు భాషలోనికి అనువదింపబడిన బైబిల్ గ్రంథమును (పాత నిబంధన – LXX) ఉల్లేఖించి ఉన్నది ఉన్నట్టుగా (మాటకు మాటగా) వ్రాయుచున్నాడు: "వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీ కోసరము చీట్లు వేసిరి." ఈ ప్రవచనము పాత నిబంధనలో, కీర్తనలు 22లో ఎక్కడ ఉన్నదో అను విషయము

తప్ప యోహాను ఈ ప్రవచనమును గూర్చిన ప్రతి వివరమును సూచించుచున్నాడు. అది కళ్లకు కట్టినట్లు వర్ణించబడిన ఆ కీర్తనలోని 18వ వచనము. ఇది అంత ముఖ్యమైనది కాదే అన్నట్లగుపించుచున్న సిలువమరణ వివరమును మనము చూసీచూడనట్లుండకుండుటకు తగు జాగ్రత్త వహించవలెను. మనము దైవీకమైన ప్రవచనమునకు గల ఆస్కారమంతటిని అర్థం చేసికొను ప్రయోజనము పొందుటకు అది మనకు తోడ్పడుతుంది.

(1) *దైవికమైన ప్రవచన నిర్దిష్టతను అది మనకు సరిక్రొత్తగా గుర్తుచేస్తుంది.* లేఖనములను అధ్యయనము చేయు విద్యార్థి రెండు విధములైన ప్రవచనములు సులభముగా గుర్తిస్తాడు. ఒకటి – ప్రవచనము పేరు – ఒక వ్యక్తి లేదా స్థలము యొక్క పేరు ప్రధాన భాగమైయుండు ప్రవచనము. ఉదాహరణకు మీకా 5:2లో, బేత్లెహేము పట్టణము మెస్సీయా యొక్క జన్మస్థలమై యుండునని మీకా ముందుగానే తెలియజెప్పాడు. మొదటి శతాబ్దములో పాత నిబంధన లేఖనములను జాగ్రతగా అధ్యయనము చేసినవారు ఈ ప్రవచనమును మరియు దాని నెరవేర్పును గుర్తుపట్టారు. హేరోదు అడిగినప్పుడు, ప్రధాన యాజకులు మరియు శాస్త్రులు మెస్సియా జన్మస్థలము బేత్లెహేమని సూచించారు (మత్తయి 2:4–6). హేరోదు ఈ సమాచారమును జ్ఞానులకు అందజేసినప్పుడు, వారు దాని ప్రకారము చేశారు వారు బేత్లెహేమునకు వెళ్లి, శిశువైన యేసును చూచి, ఆయనను పూజించారు.

రెండవది – నిర్దిష్టమైన ప్రవచనము దీనిని కూడా, సులభంగా గుర్తుపట్టవచ్చును. ఇటువంటి ప్రవచనములో, పేర్లేమీ ఉండనప్పటికిని, రెండు లేదా అంత కంటె ఎక్కువ నిర్దిష్టతలుంటాయి. ప్రవచనము వాస్తవముగా నెరవేరినదని మనము చెప్పగలుగునట్లు దానిలోని బహువిధమైన వివరములు తప్పక దాని నెరవేర్పులో ఉండవలెను. యోహాను ఉల్లేఖించినట్లు, కీర్తనలు 22లో గల దావీదు ప్రవచనము, ఈ రెండవ కోవకు చెందినదే. ఇది కనీసము రెండు నిర్దిష్టముల గల ప్రవచనమై యున్నది. ఒకటి, "వారు నా వస్త్రములను తమలో పంచుకొనిరి" అని దావీదు పలికాడు. యోహాను ప్రకారము, ప్రవచనములోని ఈ భాగము యేసు యొక్క వెలుపటి ఉడుపులలోని నాలుగు వస్తువులకు – తలపాగా, దట్టీ, పైవస్త్రము, మరియు చెప్పులు – సంబంధించినదై యుండెను. రెండవది, "నా అంగీకొరకు చీట్లు వేయుచున్నారు" అని దావీదు చెప్పుచున్నాడు. యోహాను అతుకులేని లోపలి ఆచ్ఛాదనముకు సంబంధించి ఈ ప్రవచనమును పేర్కొన్నాడు. సైనికులు ఆ అంగీని పంచుకొనలేకపోయినందువలన, అది ఎవనికి వచ్చునో యని దాని కోసరము వారు చీట్లు వేశారు.

దావీదు పలికిన ప్రవచనము ఒక సమానార్థకమైన సమాంతరతగా ఉద్దేశింపబడినదైనట్లయితే, ప్రవచనములోని మొదటి వరుసలో గల ఆలోచన రెండవ వరుసలో, వేరు మాటల్లో పునరుక్తమయ్యింది. ఒక వేళ అది సంధాన సమాంతరతగా వ్రాయబడినదైనట్లయితే, అప్పుడు రెండవ వరుస మొదటి వరుసలో ఒక క్రొత్త ఆలోచనను చేర్చుతుంది. కవి ఉపయోగించిన సమాంతరత ఎటువంటిదైనదీ నిమిత్తము లేకుండా చూచినప్పుడు, ఖచ్చితంగా రెండు ఆలోచనలు ముందుగా తెలియజెప్పబడినవి: యేసు వస్త్రములు పంచుకొనబడినవి మరియు ఆయన వస్త్రముల కొరకు చీట్లు వేయబడినవి.

కీర్తనలు 22లో గల దావీదు ప్రార్థనలో ఆయన అనుభవించుచుండిన ఒక గొప్ప తీర్పును విశదంగా వివరిస్తున్నాడు. ఆయన తన యెదుట నుండిన కర్తవ్యం తోడైన పరిస్థితి

గూర్చి దేవునికి ప్రార్థిస్తున్నాడు. ఆయన క్లిష్టమైనదియు, అతిశయోక్తిగానున్నదైన భాషలో చిత్రీకరిస్తున్నాడు – అనగా, పెద్దది చేసి చెప్పబడిన వక్కాణింపు భాషలో చిత్రీకరిస్తున్నాడు – కానీ పరిశుద్ధాత్మ ఈ వివరమును యేసు మరణమునకు సంబంధించిన అక్షరార్థమైన ప్రవచనముగా ఉపయోగించుకొన్నాడు. దావీదు యొక్క మితిమీరిన మరియు దౌర్జన్యపూరితమైన పరిస్థితుల గూర్చిన చిత్రము యేసు యొక్క వాస్తవ సిలువ మరణమును ముందుగా సూచించిన ఛాయలై యుండినవి. ఆయన అనుభవించుచుండెనని దావీదు అలంకార రీతిగా అనుకొనుచుండిన అంశములను మన ప్రభువు అక్షరాలా అనుభవించాడు. ఈ ప్రవచనమును కొంచెము జాగ్రత్తగా అధ్యయనము చేసినట్లయితే, కీర్తనలు 22:18 యేసు మరణములో సంపూర్తిగా నెరవేరినదను వాస్తమును అధ్యయనము చేయు ఎవరైనను గమనించకుండా ఉండలేరు.

(2) *దైవీకమైన ప్రవచనము యొక్క సాధారణత్వమును కూడ ఈ ప్రవచము ప్రకటించుచున్నది.* దేవుడు ముందుగానే తెలియజెప్పిన విషయాల నెరవేర్పులో కొన్నిసార్లు కనబడు బహుకత్వ లక్షణమును అది చూపించుచున్నది. ఆయన ప్రవచనములు నెరవేరు ఏర్పాట్లు మరియు సంఘటనల నిమిత్తము, ఆయన తరుచుగా దైనందిన కృత్యములను, ప్రజలు ప్రణాళిక వేసుకొనని మరియు సర్వసాధారణమైన కార్యకలాపములను ఎన్నుకొంటాడు. ఈ సైనికులు – వారు దేవుని రూపకల్పనలలో భాగమై యుండిరని ఎటువంటి అభిప్రాయము లేకుండానే – ఎప్పటివలెనే మరణశిక్షను అమలుచేయుటలో గల వారి మామూలు పనులు చేసికొనుచుండిరి. వారు చేసిన పని అదివారి దైవనందిన చర్యయై యుండినది. వారు యేసు యొక్క వెలుపలి వస్త్రములను పంచుకొన్న తరువాత ఎవరికి ఏమి నచ్చినప్పుడు, దాని అందమును చూచి కొంచెముసేపు ఆగిపోయారు; అంతకు మించినది, వారి అనునది పనులై యుండినవి. లోపలి ఉడుపుతో ఏమి చేయవలసినదో నిర్ణయించుకొన్న తరువాత, దాని కొరకు వారు చీట్లు వేసికొని, పేరు వచ్చినవానికి దానిని ఇచ్చివేశారు. వారు ఒక ప్రవచనమును, బహుశ వెయ్యేళ్లకు ముందుగా పలుకబడిన ప్రవచనమును నెరవేర్చుచుం డిరని వీరు ఎరుగరు, వారి చర్యలు దావీదు చేత రచింపబడిన దైవీకమైన దస్తావేజులలో లిఖింపబడినవని లేదా దేవుడు తన చిత్తమును నెరవేర్చుకొనుటకు సమస్త విషయములలోను తన అధికారమును ఉపయోగించి దేనినైనా రద్దుచేయగలడని వారు రుజువుచేస్తున్నారని వారికి తెలియదు.

దేవుడు తన శాశ్వత సదుద్దేశములను రూఢిపర్చుటకు తన దాసులను, చెడు విషయములలో సుప్రసిద్ధమైన ప్రజలను, కొన్ని పర్యాయాలు జాతీయ సంఘటనలను ఉపయోగించుకొంటాడు. సిలువలో మరియు సిలువ సమీపములో సంభవించుచున్న ఈ ఉదంతములో మనము గమనించుచున్నట్లుగా, ఆయన తన గొప్ప నిదర్శనములను సామాన్యమును, పేర్లులేని వారు ప్రతిదినము చేయుచుండు కార్యకలాపములద్వారా సుప్రసిద్ధము కూడా చేయగలడు.

(3) *ఈ ప్రవచనము దైవీకమైన లేఖనముల సుసంపన్నతను ప్రకటించుచున్నది.* దైవీకమైన ప్రవచనము ఎంత నిండుగాను బలిష్ఠమైనదిగాను ఉన్నదికదా! నెరవేరిన ప్రవచనముల రుజువు దేవుడు మరియు లేఖనముల యొక్క నిజాయితీలో గల అభయమును మరియు ఆత్మవిశ్వాసమును కలిగిస్తుంది. జోసెఫ్ పి. ఫ్రీ, *ఆర్కియాలజీ అండ్ బైబిల్ హిస్టరీ అను తన పుస్తకంలో*,[1] అక్షరాలా యేసు క్రీస్తులో నెరవేరిన విలక్షణమైన పాత నిబంధన ప్రవచములు 332 ఉన్నవని కేనోన్ లిడ్డన్ చెప్పుచున్నట్లు ఉదహరించి చూపాడు. యేసు

మరణమునకు సంబంధించినంత వరకు, ఆయన ఎవరితో కూడా సిలువవేయబడునో (యెషయా 53:9), ఆయన ఎప్పుడు సిలువవేయబడునో (దానియేలు 9:25, 26), ఆయన మరణమును గూర్చిన సూక్ష్మమైన వివరాలు (కీర్తనలు 22:18), ఆయన మరణములో ఆయన ప్రదర్శించు స్ఫూర్తి (యెషయా 53:7), మరియు ఆయన సిలువమరణములో గల ఉద్దేశమును (యెషయా 53:4, 5) ఈ ప్రవచనములు తెలియజెప్పినవి. అవి ఆయన పునరుత్థానమును కూడా పరోక్షంగా ప్రస్తావించినవి (కీర్తనలు 16:9 చూడుము). ఈ ప్రవచనములను మరియు వాటి నెరవేర్పును ధ్యానించుట విశ్వాసమునకు బలమైన ఆలంబనమునిచ్చుచు దేవుని వాగ్దానములు విశ్వసనీయమైనవని రూఢిపర్చును.

"[ముందుగా ఘోషింపబడిన 332 ప్రవచనములు] ఇవన్నీ నెరవేరునను గణితాత్మక సాధ్యత ఒక భిన్నములోని లవము స్థానములో వ్రాసుకొని హారము స్థానములో 84 వ్రాసుకొని దీని ప్రక్కలో 97 సున్నాలు వ్రాసుకొంటే వచ్చే భిన్నముతో వాటి నెరవేర్పు నివేదించబడును అని ఫ్లాయిడ్ ఈ. హేమిల్టన్ ఆయన కాలములో ప్రకటించాడు"[2] అనగా, ఈ ప్రవచనములన్నిటిని యేసు నెరవేర్చాడు గనుక, ఆయన క్రీస్తు గాక యింకెవరైనా అయియుండవచ్చునని అనుకొనుట అర్థరహితమే అని మరో మాటలో చెప్పుకొనవచ్చును. యేసు క్రీస్తు ఆయన కుమారుడని దేవుడు మనకు రుజువును ఇచ్చుట మాత్రమే గాక, సమృద్ధియైనదియు, బలమైనదియునైన రుజువును కూడా ఇచ్చాడు.

సిలువ చెంత యేసు వస్త్రములను పంచుకొనుట యను అల్పమైన ఈ సంఘటనలో గల అంతర్భావము మన సావధానమును ఆకర్షించకుండా అవతలికి వెళ్లిపోకూడదు. కలువరిగిరిపై ఆయన కుమారుడు మరణించిన సందర్భములో, "ఈ సన్నివేశము చూచుచు దాటిపోవువారందరును – చరిత్రలో ఇంత వరకు సంభవించినవి మాత్రమే గాక భవిష్యత్తులో సంభవింపనైయున్న సంఘటనలన్నిటిని మించిన ఔన్నత్యములో నిలిచియుండునది ఇక్కడ ఏదో ఒకటి జరుగుచున్నది, దానిని – చూడవలెను, వినవలెను, మరియు గుర్తించవలెను అని ప్రవచనము యొక్క ఈ నెరవేర్పు ద్వారా దేవుడు చెప్పుచుండెను. ఇక్కడ లోకము కళ్ల యెదుటనే. దైవత్వములోని రెండవ సభ్యుడు మానవ జాతి యొక్క పాపముల నిమిత్తము మరణించుచున్నాడు!"

❖•❖•❖

*తేదీ క్రీ.పూ. c.1000, నాటి నిర్దిష్టమైన ప్రవచనము, "నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు, నా అంగీకొరకు చీట్లు వేయుచున్నారు" అని చెప్పుచున్నది (కీర్తనలు 22:18). తేదీ క్రీ.శ. 33 నాటి నిర్దిష్టమైన నెరవేర్పు ఇది: "వారు – 'దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దాని కోసరము చీట్లు వేయుదమని' యొకరితో ఒకరు చెప్పుకొనిరి; వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీ కోసరము చీట్లు వేసిరి" అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను" (యోహాను 19:23, 24).*

సూచనలు

[1]Joseph P. Free, *Archaeology and Bible History* (Wheaton, Ill.: Scripture Press Publications, 1969), 284. [2]Floyd E. Hamilton, *The Basis of Christian Faith,* 3d rev. ed. (New York: Harper & Brothers, 1946), 156-57.